
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 321 | హైదరాబాద్ | మంగళవారం | 06 -08 - 2024 | పేజీలు: 8 | రూ.3/-







# హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్
- దాదాపు 15 వేల మంది యువతకు ఉద్యోగాలు
- అమెరికాలో సీఎం రేవంత్‌తో కంపెనీ సిఇవో చర్చలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్5:** ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లో దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు పని కల్పించేలా కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఇరవైవేల మంది ఉద్యోగులు ఉండేలా పది లక్షల చదరపు అడుగుల స్థలంలో ఈ సెంటర్ ను స్థాపించనుంది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సిఎస్ శాంతికుమారి కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు.జరిగిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది. గత ఏడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్‌లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్‌లో తమ కంపెనీ విస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈవో ఎస్.రవికుమార్ అన్నారు. హైదరాబాద్ లో నెలకొల్పే కొత్త సెంటర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలందించేందుకు వివరాలు 2లో

# సెప్టెంబర్‌లో కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు



## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్ట్5:**జమ్మూ కశ్మీర్‌లో సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా సాగేందుకు, ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఐదేళ్ల కిందట ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసిందన్నారు. దాంతో జమ్మూ కశ్మీర్‌లో పాక్, గూఢచార సంస్థ, ఐఎస్ఐ కార్యకలాపాలు చాలా వరకు అరికట్టగలిగామని కేంద్రమంత్రి పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా కేంద్రమంత్రి జి కిషన్‌రెడ్డిని బీజేపీ అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదో వార్షికోత్సవం సందర్భంగా జమ్మూలోని బానా సింగ్ స్టేడియంలో పార్టీ నిర్వహించిన 'ఏకాత్మ మహోత్సవ్' పాల్గొని, వివరాలు 2లో

# తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవు



- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత అనివార్యం
- న్యాయకోవిదులతో బిఆర్ఎస్ బృందం భేటీ
- ప్రకటన విడుదల చేసిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్
- పార్టీ మారిన ఎంఎల్ఎలపై అనర్హత వేటు తప్పదు: కెటిఆర్

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్5:**

పార్టీ మారిన ఎంఎల్ఎలపై అనర్హత వేటు తప్పదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులపై ఢిల్లీలో బిఆర్ఎస్ న్యాయపోరాటం చేస్తుందని, రాజ్యాంగ నిపుణులతో పార్టీ సీనియర్ ప్రతినిధుల బృందం సమావేశమయ్యారని కెటిఆర్ వివరించారు. కోర్టు తీర్పు ద్వారా నెల రోజుల్లోనే ఫిరాయింపు నేతల అనర్హత అంశంలో స్పష్టత వస్తుందన్న రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారన్నారు. త్వరలోనే సుప్రీంకోర్టులో పార్టీ తరఫున కేసు వేస్తామని, తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవని, పార్టీ మారిన ఎంఎల్ఎలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తామన్నారు. ఢిల్లీలోని ప్రముఖ న్యాయ కోవిదులతో బిఆర్ఎస్ ఎంఎల్ఎలు కెటిఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపి, ప్రస్తుత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహా పార్టీ నాయకులు చర్చలు జరుపుతున్నారు. బిఆర్ఎస్ లో గెలిచిన తొమ్మిది మంది ఎంఎల్ఎలు కాంగ్రెస్ లో చేరిన విషయం తెలిసిందే.

# డెత్ సెంటర్లుగా ఢిల్లీ కోచింగ్ సెంటర్లు

- ముగ్గురు విద్యార్థుల దుర్మరణం ఘటనపై విచారణ
- కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్ట్5:** దేశ రాజధాని దిల్లీలో ఓ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన సంచలనంగా మారింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన న్యాయస్థానం.. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కోచింగ్ సెంటర్లను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడింది. ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో దిల్లీకి వచ్చిన విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. నగరంలోని కోచింగ్ సెంటర్లు డెత్ ఛాంబర్‌లుగా మారాయి. వాటిని సక్రమంగా నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఈ ఘటన అందరి కళ్లు తెరిపించింది' అంటూ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇనిస్టిట్యూట్‌లో భద్రతా ప్రమాణాలు అందించే వరకూ ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించుకోవచ్చని సూచించింది. కోచింగ్ సెంటర్లను ఎలాంటి నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారో న్యాయస్థానానికి వివరించాలంటూ కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కాగా.. సెంట్రల్ దిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులు వివరాలు 2లో

# నాగార్జున సాగర్‌కు వరద ప్రవాహం..



- 16 గేట్లు ఎత్తివేసిన అధికారులు

**తెలంగాణ వీణ/నాగార్జునసాగర్,ఆగస్టు 5:**ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణా నదికి వరద పోటెత్తుతున్నది. ఈ క్రమంలో జలాశయాలన్నీ వరద నీటితో కళకళలాడుతున్నాయి. భారీ వర్షాలకు తోడు ఎగువన కర్ణాటక, మహారాష్ట్రతోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ప్రాజెక్టులు పొంగి పారుతుండడంతో నాగార్జునసాగర్ డ్యామ్‌కు భారీ వరద పోటెత్తడం జరుగుతుంది. నాగార్జున సాగర్ డ్యామ్‌కు సైతం వరద పోటెత్తుతున్నది. జలాశయంలో నీటిమట్టం గరిష్ఠానికి చేరడంతో అధికారులను గేట్లు ఎత్తివేశారు. ఎగువన శ్రీశైలం డ్యామ్ వద్ద అన్ని గేట్లు ఎత్తేసి 4లక్షలకుపైగా వరద దిగువనకు వదులుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు 16 గేట్లను అధికారులు ఎత్తివేశారు. ప్రస్తుతం పూర్తిస్థాయి నీట్టిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 584.40 అడుగులు ఉన్నది. ప్రస్తుతం జలాశయంలో 295.70 టీఎంసీలుగా ఉన్నది. ప్రస్తుతం ఇన్‌ఫ్లో సాగర్ ఇన్‌ఫ్లో 3,23,969 క్యూసెక్కులు కాగా.. అవుట్ ఫ్లో 1,63,691 క్యూసెక్కులుగా ఉన్నది. రైట్ కెనాల్‌కు 8,529 క్యూసెక్కులు, లెఫ్ట్ కెనాల్‌కు 4613 క్యూసెక్కులు, పవర్‌హౌస్ ద్వారా 28,501 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ (ఏఆర్ఎంపీ) 1800 క్యూసెక్కులు, ఎల్ఎల్‌సీకి 600 క్యూసెక్కులు, క్రస్ట్ గేట్ల ద్వారా 1,48,149 క్యూసెక్కులు వరదను దిగువకు వెళ్తున్నది.

## స్కిల్ వర్శిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్5:** ముచ్చెర్లలో నిర్మించబోయే స్కిల్ వర్సిటీ ఛైర్మన్‌గా ప్రముఖ బిజినెస్ మెన్ ఆనంద్ మహీంద్రను నియమిస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అమెరికా టూర్ లో ఉన్న సీఎం ఈ మేరకు ప్రకటన చేశారు. కాగా, ఒకటో తేదిన ముచ్చెర్లలో స్కిల్ వర్సిటీ నిర్మాణానికి రేవంత్ మంత్రులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఇది గడిచిన మరోరోజే సీఎం రేవంత్ రెడ్డిని ఆనంద్ మహింద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక ళ అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ ఆ వర్శిటికి ఆనంద్ మహింద్ర పేరును ఛైర్మన్ గా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## స్కూల్ విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్



**తెలంగాణ వీణ/హైదరాబాద్,5:** ప్రభుత్వ స్కూళ్లలో పరిశుభ్రత లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పాఠశాలల్లో పరిశుభ్రత కోసం నిధులు విడుదల చేసింది. 30 మంది లోపు విద్యార్థులున్న స్కూళ్లకు రూ.3వేలు, 31-100 .6, 101-250 ఉంటే రూ.8వేలు, 251-500 మంది ఉంటే రూ. 125, 501-750 5.153, 750 మంది కంటే ఎక్కువ ఉన్న స్కూళ్లకు రూ.20వేల10 నెలల నిధులు ఒకేసారి రిలీజ్ చేసింది.

## సెప్టెంబర్‌లో కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ప్రసంగించారు. ఆయన ప్రసంగిస్తూ.. సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఆర్టికల్ 370ని రద్దు చేసి, బీజేపీని పొడిగిస్తూ వచ్చిన మార్పులను చూసి ప్రజలు బీజేపీని పూర్తి మెజారిటీతో అధికారంలోకి తీసుకువస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇదిలా ఉండగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన సెప్టెంబర్ 30 గడువులోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ ఏర్పాట్లు చేస్తున్నది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నాహాలను సమీక్షించేందుకు ఈసీ బృందం ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకూ జమ్మూకశ్మీర్‌లో పర్యటించబోతున్నది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, ఎస్ఎస్ సంధు అక్కడ పర్యటించనున్నారు. మొదట రాజకీయ పార్టీలతో తొలుత కమిషన్ సమావేశం కానున్నది. సీఈవో, ఎస్పీఎన్‌వో, సెంట్రల్ ఫోర్సెస్ కోఆర్డినేటర్ తోనూ సమీక్షించనున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీ, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో కమిషన్ సమావేశమై ఎన్నికల సహకాలపై సమీక్షించనున్నారు. 10న జమ్మూలో పర్యటించి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సమావేశమై..మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే అవకాశం ఉన్నది.

## డెత్ సెంటర్లుగా ఢిల్లీ కోచింగ్ సెంటర్లు

(మొదటి పేజీ తరువాయి)

మృతి చెందిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. నగరంలో విద్యార్థులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అధికారుల తీరును దిల్లీ హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఉచితాలను ప్రోత్సహిస్తూ.. పన్నులు వసూలు చేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతించి డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే ఇలాంటి అనర్థాలకు దారితీస్తుందని పేర్కొంది. ఈ కేసును సీబీఐకి బదిలీ చేసింది. ఈ క్రమంలోనే ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది.

## శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నేరుగా ఎసి బస్సు

### - హామీ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్



**తెలంగాణ వీణ/శ్రీశైలం,ఆగస్ట్5:** హైదరాబాద్ నుంచి శ్రీశైలం దేవస్థానానికి ప్రతి రోజూ ఒక ఏసీ బస్సును నడిపించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని సోమవారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలని స్వామి, అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు. తెలంగాణలోని ప్రతి మండలం నుంచి జిల్లాకేంద్రానికి ఓ ఏసీ బస్సును నడిపించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. అవసరమైతే మండల కేంద్రం నుంచి స్థానికుల అవసరాలుంటే హైదరాబాద్‌కు ఏసీ బస్సును వేయనున్నట్లు తెలిపారు. హామీ ఇచ్చిన విధంగానే రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ చేస్తామన్నారు. రూ.లక్ష వరకు రుణమాఫీ చేశామని.. ప్రస్తుతం రూ.1.50లక్షల రుణమాఫీ చేస్తున్నామ న్నారు. త్వరలోనే రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. కేంద్ర కేబినెట్‌లో ఇద్దరు మంత్రులుగా ఉన్నారని.. వారిపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల సమస్యలు సామరస్యంగా పరిష్కారం చేసుకుంటామని పొన్నం పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఉపయోగ పడుతుందని అన్నారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్ లో అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్ ,క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. టి రంగానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెనీలన్నీ హైదరాబాద్ ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయని అభిప్రాయపడ్డారు. కాగ్నిజెంట్ కంపెనీకి తమ ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. ల్గ÷దరాబాద్ తో పాటు తెలంగాణలోని ఇతర టైర్-2 నగరాలలో కూడా ఐటీ సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు కంపెనీ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రముఖ టెక్ కంపెనీలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని, ఇక్కడ కొత్త కేంద్రాన్నిస్థాపించాలనే కాగ్నిజెంట్ నిర్ణయం హైదరాబాద్ వృద్ధికి దోహదపడుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

# బిఆర్ఎస్ నోట నీతి మాటలా

### - గతంలో ఓ నీతి..ఇప్పుడో నీతా
### - ఆనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకోలేదా
### - కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ అద్దంకి దయాకర్



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్5:** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడుతుందని.. తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ చేతకానితనం వలనే ఆ పార్టీ ఎమ్మెల్యేలు పక్క పార్టీల వైపు చూస్తున్నారన్నారు. కేసీఆర్, కేటీఆర్ తమ పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోలేక పోతున్నారని, తప్పని పరిస్థితుల్లో వాళ్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నామన్నారు. కాంగ్రెస్‌లోకి వస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడడానికి కేటీఆర్ చేస్తున్న ప్రయత్నాలు చూస్తుంటే నవ్వొస్తుందని అన్నారు. రాజకీయాల్లో బీఆర్ఎస్ నీతిగా వ్యవహరించడంలేదన్నారు. బీఆర్ఎస్ సరైన పద్ధతులను పాటించడం లేదని అద్దంకి దయాకర్ విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్‌కు చట్టం, న్యాయం ఎందుకు కనిపించలేదన్నారు. రాజకీయాల్లో అందరికీ ఒకటే న్యాయం ఉంటుందని, మీకో న్యాయం, ఇతరులకు మరో న్యాయం ఉండదని అద్దంకి దయాకర్ తెలిపారు. చట్టపరమైన అంశాలను కాంగ్రెస్ ధీటుగా ఎదుర్కొగలదని తెలిపారు. రాష్ట్రంలో ఈ రకమైన పరిస్థితులు రావడానికి ప్రధాన కారణం కేసీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు తెలంగాణలో మాత్రమే లేవని.. దేశంలో ఇదో ప్రక్రియగా మారిపోయిందన్నారు. టీడీఎల్పీని, సీఎల్పీని బీఆర్ఎస్‌లో విలీనం చేసుకున్నప్పుడు కేసీఆర్, కేటీఆర్‌కు సిగ్గు అనిపించలేదా అని అద్దంకి ప్రశ్నించారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ ఫిరాయిపులపై మాట్లాడారు. తెలంగాణలో ఉపఎన్నికలు తప్పవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయిస్తామని హెచ్చరించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, హరీశ్‌రావుతో కలిసి న్యాయకోవిదులతో సమావేశమయ్యారు. పార్టీ ఫిరాయింపులపై ఢిల్లీలో బీఆర్ఎస్ న్యాయపోరాటం చేస్తుందని కేటీఆర్ ప్రకటించారు. పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు 10 మంది కాంగ్రెస్‌లో చేరగా.. ఒక ఎమ్మెల్యే తిరిగి సొంత గూటికి చేరుకున్నట్లే చేరి, మళ్లీ సిఎం రేవంత్‌ను కలిసి కాంగ్రెస్‌లోనే ఉంటానని అన్నారు. తమ ఎమ్మెల్యేలు రాజీనామా చేయకుండా వేరే పార్టీలో చేరడంపై బీఆర్ఎస్ నేతలు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కొంతమందిపై హైకోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా 2/3వ వంతు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని సీఎల్పీని విలీనం చేసుకున్నారు. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడలేదు.

# రూ.3183 కోట్ల కేంద్ర నిధులు దారి మళ్లింపు

### - రాష్ట్రం ఇవ్వాల్సిన గ్రాంట్ రూ.1603 కోట్లు ఎగనామం - జగన్ ప్రభుత్వ తీరును ఎండగట్టిన సిఎం చంద్రబాబు

**తెలంగాణ వీణ/అమరావతి,ఆగస్ట్5:** కేంద్ర ప్రభుత్వ నిధులను జగన్ ప్రభుత్వం రూ.3183 కోట్లు దారి మళ్లించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రం ఇవ్వాల్సిన గ్రాంట్ రూ.1603కోట్లు ఇవ్వలేదని, దీనిపై కేంద్రం రూ. 28 కోట్లు ఫైన్ వేసిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా గృహనిర్మాణ డబ్బులు మరో రూ.500 కోట్లు డైవర్ట్ చేసిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్రం నుంచి రూ. 8 వేలకోట్లు రాకుండా చేసిందని విమర్శించారు. కార్పొరేషన్లు రూ.5వేలు కోట్లు, ఉద్యోగులకు ఇవ్వాల్సింది రూ. 3వేల500 కోట్లు రాకుండా మాజీ సీఎం జగన్ చేశారని ఆరోపించారు. మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వకపోవడం, డబ్బులు డైవర్ట్ చేయడం, ÷-లకైమ్ చేయకపోవడం వల్ల ప్రజలు చాలా నష్టపోయారని సీఎం చంద్రబాబు అన్నారు. పుట్టపర్తి సత్యసాయి ట్రస్ట్ విషయంలో కలెక్టర్ కాన్పరెన్స్‌లో సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు.



సత్యసాయిబాబా దగ్గర డబ్బులు లేవు అయితే అనంతకు తాగునీరు అందించాలనే తపన ఉందని చెప్పారు. అందుకే రూ.200 కోట్లు వచ్చాయని గుర్తుచేశారు. ఆ వాటర్ ప్రాజెక్టులను తన డివోటీస్ అయిన ఎల్ అండ్ టీని పెట్టి మెయింటెయిన్ చేయమని ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వంలో అక్కడ తాగునీరు ఇచ్చేందుకు చేయాల్సిన మెయింటెనెన్స్‌కు డబ్బులు ఇవ్వకుండా మూసేశారన్నారు. సత్యసాయి ఓ మంచి ఉద్దేశంతో అప్పగించిన ప్రాజెక్టును ఆయన చనిపోతే మెయింటెనెన్స్ చేయకుండా జీతాలు ఇవ్వకుంగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు తమ ప్రభుత్వం టేకప్ చేసి ముందుకు తీసుకెళ్తుందన్నారు. దోమల నివారణకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయితీరాజ్, హెల్త్‌లు కోఆర్డినేషన్ చేసుకోవాలని సూచించారు. వేస్ట్ టూ ఎనర్జీ పవర్ ప్రాంట్ పెట్టి ప్రైవుటు వారిని గుంటూరు, విశాఖలలో అట్రాక్ట్ చేశామని చెప్పారు. రూరల్ ఏరియాలో లిక్విడ్ వేస్టు విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో చూడాలని సూచించారు. వేస్టును కలెక్ట్ చేసి ఇచ్చే బాధ్యత కలెక్టర్‌లదని, అలా ఇస్తే వారు గార్బేజిని పవర్ కింద మార్చుకుంటామన్నారని తెలిపారు. ఏ మున్సిపాలిటీల్లో చెత్త కనపడకూడదని , రోడ్లు అన్ని పీపీపీ పద్ధతిలో నిర్వహణకు ఇవ్వాలని సూచించారు. ఎక్కడైనా గుంతలు ఉంటే వారే పూడుస్తారని అన్నారు. అర్బన్ ఏరియాల్లో వయాబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఇవ్వాల్సి ఉంటే ఇస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పైప్ లైన్స్ వేసిన విధానం అన్ ఈవెన్ గా వేశారన్నారు. జలజీవన్ మిషన్‌లో నిధులు కేంద్రం ఇస్తోందని... దీనిలో మన రాష్ట్రం చివరిలో ఉన్నాం వెంటనే దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. దీనిపై టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకొని పనిచేయాలని సూచించారు. అన్న క్యాంటిన్‌లను సమర్ధంగా నిర్వహించాలని.. దీనికి టీటీడీ మాదిరి డొనేషన్లు వస్తున్నాయని.. వీటికోసం కలెక్టర్లు మరింత ప్రచారం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

# జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించండి

### - కేంద్రానికి ఖర్గే డిమాండ్

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్ట్5:** జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సుప్రీంకోర్టు నిర్దేశిరచిన గడువు ప్రకారం జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తద్వారా అక్కడి ప్రజలు తమ నాయకులను ఎన్నుకుంటారని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసి, ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్టికల్ 370 రద్దుతో ఆ ప్రాంత ఆర్థికాభివృద్ధి మెరుగుపడుతుందని, తీవ్రవాదాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని గతంలో మోదీ చెప్పారు. అయితే.. ప్రస్తుతం ఆయన మాటలకు భిన్నంగా జమ్మూలో ఉగ్రదాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. 2019 నుంచి ఇప్పటి వరకు 683 ఉగ్రదాడులు చోటుచేసుకున్నాయి. 258 మంది జవాన్లు, 170 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని ఖర్గే పేర్కొన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ మూడో సారి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి జమ్మూలో 25 ఉగ్రదాడులు జరిగాయని.. 15 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా, 27 మంది గాయపడ్డారని తెలిపారు.



# మరోసారి కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా...

**తెలంగాణ వీణ/హైదరాబాద్/న్యూఢిల్లీ:** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ ఆగస్టు 7వ తేదీకి వాయిదా పడింది. ఇప్పటికే కవిత దాఖలు చేసిన పలు బెయిల్ పిటిషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఈ నేపథ్యంలో ఆమె డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈ రోజు విచారణ జరిగింది. తదుపరి విచారణను రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి కావేరీ భవేజా ఆగస్ట్ 7కు వాయిదా వేశారు. సీనియర్ అడ్వకేట్ అందుబాటులో లేకపోవడంతో కేసును మరో రోజుకు వాయిదా వేయాలని కవిత తరపు న్యాయవాది న్యాయస్థానాన్ని కోరారు. ఈ క్రమంలో తదుపరి విచారణను జడ్జి వాయిదా వేశారు.కాగా, ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయమూర్తి.. న్యాయవాదులు నితీష్ రాణా, మోహిత్‌రావు రాలేదా.. అని అడిగారు. అయితే ఆ సీనియర్ లాయర్లు అందుబాటులో లేరని.. అందువల్ల డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేయాలని కోర్టును కవిత తరపు న్యాయవాది కోరారు. ఈ క్రమంలో జడ్జి కల్పించుకుంటూ ఇప్పటికే డిఫాల్ట్ పిటిషన్‌పై రెండుసార్లు వాయిదా వేశామని.. చివరి సారిగా వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు. వాదనలు వినిపించకపోతే పిటిషన్ విత్ డ్రా చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే తదుపరి విచారణ ఆగస్టు 7 మధ్యాహ్నం 12.30కు వాయిదా వేశారు.ఇదిలావుంచితే, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులు ఢిల్లీకి వెళ్లారు. వారు రెండు రోజుల పాటు ఢిల్లీలో వుంటారు. కేటీఆర్, హరీశ్ రావు రేపు తీహార్ జైల్లో కవితను కలవనున్నారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సుధాకర్‌కి రాచకొండ కమిషన్ సుధీర్ బాబు అభినందన



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** ఏప్రిల్ 29 నుండి మే 17వ తేదీ వరకు అమెరికాలోని యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్టేట్ బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అఫైర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్షిప్ ప్రోగ్రాం లో పాల్గొన్నరాచకొండ కమిషనరేట్ ఎల్బి నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఎర్రోజు సుధాకర్ ను కమీషనర్ సుధీర్ బాబు నేరేడ్ మెట్ లోని రాచకొండ కమిషనరేట్ సోమవారం కార్యాలయంలో అభినందించారు. ప్రపంచాన్ని మరింత సురక్షితమైన ప్రదేశంగా మార్చడంతో పాటు ఇండో పసిఫిక్ మరియు దక్షిణ మధ్య ఆసియా ప్రాంతాల్లో దేశాంతర నేరాల నియంత్రణ కోసం చేపట్టవలసిన చర్యల గురించి ఈ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న నూతన అంశాలను రాచకొండ పరిధిలో నేర నియంత్రణ మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం కూడా ఉపయోగించాలని కమిషనర్ సూచించారు.

## వృద్ధులకు పండ్లు పంపిణీ..





**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** మౌలాలి బిజెపి సీనియర్ నాయకులు మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ స్టేట్ మహిళా మోర్చా ఎక్స జనరల్ సెక్రెటరీ కళ్యాణం గీతా రాణి జన్మదిన వేడుకలు సందర్భంగా సోమవారం షలోమ్ ఓల్డ్ ఏజ్ హోమ్ ఎస్పీ నగర్ లో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మేకల దీప్తి వేణు. రవీందర్ ,అరుణ, అనూష్ ,శేఖర్ రాకేష్ ఓల్డ్ ఏజ్ హోమ్ ఇంచార్జ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభం: కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పి,వి,ఎన్ కాలనీలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రారంభించారు .ఈ సందర్భంగా స్వచ్ఛదనం పచ్చదనం గురించి కాలనీలో జిహెచ్ఎంసి వారు అవగాహన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్ ఎస్ ఎఫ్ ఏ శేఖర్, రాములు, యాదగిరి, బాబు, సత్యనారాయణ, రోజా రమణి,శివ కుమార్,తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని కలిసిన లోకుల నర్సింలు

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల్ భవనాందాపూర్ గ్రామానికి చెందిన లోకుల నర్సింలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని తన వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



# ప్రభుత్వ కంటి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి కొండ

**తెలంగాణ వీణ/వరంగల్, ఆగస్టు 5 :** ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఐ బ్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకొంటామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖమాత్యులు శ్రీమతి కొండ సురేఖ పేర్కొన్నారు.వరంగల్ నగరంలోని ప్రభుత్వప్రాంతీయ కంటి ఆసుపత్రిని సోమవారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖమాత్యులు శ్రీమతి కొండ సురేఖ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తో కలసి ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి, పేషంట్ల తో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలపై ఏమైనా ఇబ్బందులుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అలాంటప్పుడే వాటిని సులభంగా పరిష్కరించవచ్చునని మంత్రి అన్నారు. ఫార్మసీ స్టాక్ గదిలో ఔషధ వివరాలు పరిశీలించిన మంత్రి ప్రభుత్వం ఆసుపత్రిలో. అవసరమైన అన్ని రకాల మందులను అందిస్తున్నదని, కాబట్టి ఎక్కడైనా సమన్వయ లోపం వల్ల మందులు సరైన సమయానికి పేషెంట్లకు అందుతున్నాయా లేవా అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఔశదం ఈ ఔషధీ ప్రకారం పేషంట్లకు అందజేయాలని అన్నారు. మంత్రి తనిఖీ సమయంలో ఆస్పత్రిలో డాక్టర్, ఇద్దరు సిబ్బంది లేకపోవడంతో అసహనం వ్యక్తం చేసిన మంత్రి డ్యూటీ టైంలో



విధుల్లో లేని వారితోపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు.డాక్టర్లు అందుబాటులో ఉండి సమయపాలన పాటిస్తూ ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో మర్యాదగా మెలగాలన్నారు.అనంతరం వైద్యుల, సిబ్బంది హాజరు పట్టిక, బయోమెట్రిక్ అటెండన్స్ ను మంత్రి పరిశీలించారు. పేషెంట్లు ఇబ్బంది పడకుండా వైద్యులు డ్యూటీ సమయంలో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఆసుపత్రి మొదటి అంతస్తు పరిశీలించి,ఖాళీగా ఉంచకుండా రోగులకు వైద్య సేవలు అందించుటకు వినియోగించాలని మంత్రి ఆదేశించారు. ఆసుపత్రిలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని, వారానికొకసారి కలెక్టర్ కంప్లైంట్ బాక్స్ లో అందిన ఫిర్యాదులపై చర్య తీసుకోవాలని మంత్రి తెలిపారు.ఆసుపత్రి ఆవరణమొత్తం తిరిగి పరిశీలించారు. ఆసుపత్రిలో ఎక్కడ చూసినా అపరిశుభ్రంగా ఉందని ఆసుపత్రి నీ ప్రతిరోజు శుభ్రం చేయాలి అన్నారు.ఆసుపత్రి పరిసర ప్రాంతాలన్నీ పిచ్చి మొక్కలతో నిండి విష సర్పాలు తిరగే అవకాశం ఉందని ఆసుపత్రి ప్రాంగణం శుభ్రంగా ఉంచాలని, పాత భవనమైనందున వెంటనే ఆసుపత్రి మరమ్మతులు, కలరింగ్ కు కలెక్టర్‌కు ప్రతిపాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు.రోగులకు అందించే వంటి గదిలో సక్రమంగా వంటి చేయడం లేదని గమనించిన మంత్రి ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ కు అప్పజెప్పాలని కలెక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రభుత్వ కంటి ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకొంటామని అన్నారు. కంటి ఆసుపత్రి లో ఐ బ్యాంక్ ఏర్పాటు కు ప్రతిపాదించాలని అధికారులను సూచించారు. సాంకేతిక పరికరాలు, డాక్టర్ల, అసోసియేట్ ప్రొఫెసర్ల కొరతను తీర్చుటకు ఉన్నత అధికారుల దృష్టికి నివేదించాలని కలెక్టర్ ను కోరారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

**- తెలంగాణ మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ**

**తెలంగాణ వీణ/ఖమ్మం ,ఆగస్ట్5:** ఎస్సీ వర్గీకరణ తీర్పును పునర్ పరిశీలించాలని కోరుతూ కలెక్టరేట్ ముందు నిరసన ధర్నా చేయడం జరిగింది.ఈ ధర్నాన్ని ఉద్దేశించి ఖమ్మం జిల్లా తెలంగాణ మాల మహానాడు సంఘానికి చెందిన గుంతెటి వీరభద్రం లింగాల రవికుమార్ ముడుసు జాకోబ్ గులగట్టు ఎల్లయ్య చిలకబత్తిని కనకయ్య దామల సత్యం ఆధ్వర్యంలో నిన్న సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పును రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదని క్రితంలో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అదే సుప్రీంకోర్టు 2004లో ఇచ్చిన తీర్పును కాదని ఈరోజు రాష్ట్రాలకు ఎస్సీ ఎస్టీ ఏ బి సి డి ల వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పునిచ్చింది ఇట్టి తీర్పు రెండు నాలుకుల ధోరణిగా ఉందని అధికార వర్గానికి అండగా ఇచ్చిన తీర్పులుగా ఉంది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కి బంగం కలిగించే విధంగా ఈ తీర్పు ఉంది. ఆది కాలములో విడి విడిగా ఉన్న ఎస్సీ కులాలను చదువుకు, నీటికీ, బడికి



అంటరానితనం పేరుతో ఊరికి బయట నివసించే ఈ జాతులను సమిష్టిగా ఉండేందుకు షెడ్యూల్ క్యాస్ట్ పేరుతో ఒక దగ్గరకు తీసుకువచ్చి భారత రాజ్యాంగంలో పొందుపరిచారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.అలాగే ఎస్టిలైన ఆదివాసులను పై విధముగానే నివసిస్తున్న వారిని ఆర్టికల్ 342 ప్రకారం సమిష్టిగా జీవించేటట్లు ఏర్పాటు జరిగింది. కాబట్టి భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు ఏబిసిడిలుగా వర్గీకరించే హక్కు ఒక పార్లమెంటుకు తప్ప సుప్రీం కోర్టుకు లేదని మనవి చేస్తు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేయడం జరిగింది.ఎలాంటి కులగనన జరగకుండా నేనే వర్గీకరణ చేస్తానని బాధ్యతారహితంగా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి తన మాట వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాం ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్,ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు ఉపాధ్యక్షుడు గాదరి బాబు వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు ఎర్ర గంగాధర్ ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేర మల్లయ్య ఉపాధ్యక్షుడు తలారి రాధాకృష్ణ కరాటే వేణు చిరంజీవి బిందె రమేష్ బండ్ల నిర్మల జ్యోతి నగర అధ్యక్షుడు తురక నాగేశ్వరరావు దారా సంజీవరావు బి అరుణ చింతల రవి నీరుడు రాంబాబు కల్లూరు శ్రీనివాస్ ఊళ్లోజు ఉదయ్ మీడియా ప్రతినిధులు గుర్రం మనోజ్ పాగా యోనాల,జిల్లా కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి పదివేల ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ ఎన్.కిషన్ రెడ్డి

**- మరిపెడ ఎంపీడీవో పి విజయ ఆధ్వర్యంలో - వీధిలైట్లతో పాటు పారిశుధ్యం దోమల మందు లాంటివి చేయిస్తా**

**- ప్రజలు,గ్రామ అభివృద్ధి నాకు ముఖ్యం - ప్రజల మీద గ్రామం మీద ఉన్న ప్రేమతో చేస్తున్న - స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం విజయవంతం చేయండి**

**తెలంగాణ వీణ/మరిపెడ,ఆగస్ట్5:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో సోమవారం స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమాన్ని ఎంపీడీవో విజయ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుండెపుడి గ్రామానికి మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఆర్థిక సాయం ఒక్కటే కాకుండా వీధిలైట్లు అలాగే పారిశుద్ధ్యం తో పాటుగా దోమల



మందు కు అయ్యే ఖర్చు కూడా నేనే పెట్టుకుంటాను అనడం చాలా మంచి పరిణామం అన్నారు గ్రామంలో ఉన్న సమస్యల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి గ్రామ యువకులు నాయకులు అడగడం వల్ల వాళ్ల ఇష్టం మేరకే గ్రామానికి తమ వంతు సహాయం చేస్తున్న అన్నారు ప్రస్తుతం గ్రామపంచాయతీలో నిధులు లేక అవస్థలు పడుతున్న సమయంలో ఇలా ముందుకు వచ్చి తోచినంత సహాయం చేయడం చాలా గొప్ప విషయం అన్నారు అలాగే పారిశుద్ధ్యం గ్రీనరీని జడమే లక్ష్యంగా గ్రామం లోనే వాడవాడల ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుండి ఆగస్టు 9 వరకు నిర్వహించాలని అన్నారు.ప్రజలను ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. పెద్ద మొత్తంలో మొక్కలు నాటాలని, పల్లె ప్రకృతి వనాలలో చనిపోయినటువంటి చెట్లను తొలగించి వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ప్రతిరోజు ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేసి వ్యాధులు ప్రబలకుండా నీళ్లు వేడి చేసుకుని స్వచ్ఛమైన నీటిని సేవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్కారి ఎస్సై తిరుపతి, సత్య ప్రసాద్, ఆశ వర్కర్స్, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ పెద్దలు నూకల సుధీర్ రెడ్డి, పులుసు చిరంజీవి, బోడపట్ల రవి, పెద్దపులి శ్రీను పులుసు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతనం- పచ్చదనం కార్యక్రమం బహిష్కరణ

**- గ్రామాలను పక్క జిల్లాలో కలుపుతుంటే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు ఏంటని ఆగ్రహం**

**- మా గ్రామాలు మేడ్చల్ జిల్లాలోని కొనసాగించాలని అధికారులకు వినతిపత్రం అందజేత**

**తెలంగాణ వీణ/మేడ్చల్ మల్కాజ్గిరి:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ అంకుషాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతనం- పచ్చదనం అవగాహన ర్యాలీ ని మూడు గ్రామాలను పక్కన జిల్లాలో కలుపుతున్నారని వస్తున్నా వార్తలను నిరసనగా మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మాజీ.



ఎమ్ పి టి సి కరుణాకర్ గ్రామ మహిళలతో కలిసి కార్యక్రమాన్ని అడుకొని బహిష్కరించారు మూడు గ్రామాల ప్రజల సమక్షంలో సంతకాల సేకరణ చేపట్టి వినతి పత్రంనీ జిల్లా అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు గ్రామాలను పక్క జిల్లాలో కలుపుతున్నారని ప్రజలు సతమతమవుతున్న సందర్భంలో గ్రామాల్లో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలు పక్కన జిల్లాలో విలీనం అవుతున్నాయని గ్రామ ఆందోళనకు గురవుతున్నారని. గ్రామాలను అభివృద్ధి చేయాలి గానీ గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
జనరల్
మంగళవారం 06 ఆగస్టు 2024

## సమస్యల పరిష్కారం కోసం బస్తీ బాట: బోర్డ్ నానినేటెడ్ సభ్యులు రామకృష్ణ..



**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏ సమస్యలు ఉన్నా పరిష్కరిస్తాన ని బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ తెలిపారు. సోమవారం ఓల్డ్ మడ్ ఫోర్ట్ ప్రాంతంలో బిజెపి నాయకులతో కలిసి రామకృష్ణ బస్తీ బాట ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. రామకృష్ణ మాట్లాడుతూ..తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని రామకృష్ణ ప్రజలకు హామీ ఇచ్చారు. ఇక్కడి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకు న్నారు. బిజెపి మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి బి.ఎన్. శ్రీనివాస్, అరుణ్, రాజేష్, శంకర్,మల్లేష్‌లు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణను అరికట్టాలి: ఎమ్మెల్యే శ్రీ గణేష్...



**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** కాలుష్య నివారణకు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు.. సోమవారం మొండా డివిజన్‌లో ని టీచర్స్ కాలనీ పార్కులో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు అవి భారీ వృక్షాలుగా ఎదిగే వరకు వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.. దోమల నివారణ,చెరువుల సంరక్షణ,నాలాల శుభ్రత, వనమహోత్సవం వంటి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు జిహెచ్ఎంసి తలపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, కాంగ్రెస్ నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్‌లో బోనాలు



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** నల్ల పోచమ్మ దేవాలయంలో పోతుల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా బోనాలు ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, ప్రభాకర్ గౌడ్, వెంకటేశ్ యాదవ్ ,సంపత్, బి కే శీను, అరుణ్ గౌడ్, రైస్ బాయ్, నరసింహ, మల్లేష్, జగదీష్, ముక్తాల్ నర్సింగ్, హరీష్ ,నానీ, షకిల్ ,అజయ్ , శ్యామ్ ,భాగరాణి ,జాన్వి, పద్మ ,భరత్, బబ్లు, నవీన్ భాను,మబ్బు బాయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బిఎన్ అర్‌కెఎస్ 21వ వార్షికోత్సవం

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :**జగదేవపూర్ చరిత్ర నిర్మాణంలో కీలకమైన పాత్ర చాటిన ( బి ఎన్ ఆర్ ఎస్ కె ) సంఘం కార్మికులు అని బి.ఎన్.ఆర్.కె.ఎస్ గ్రామ అధ్యక్షులు లింగాల కనకయ్య అన్నారు.సోమవారం మండల పరిధిలోని పలుగుగడ్డ గ్రామంలో ( బి ఎన్ ఆర్ ఎస్ కె ) భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం 21 వ వార్షికోత్సవం ను వేడుకగా నిర్వహించారు. గ్రామ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం అధ్యక్షులు లింగాల కనకయ్య భవన నిర్మాణ రంగాల కార్మికుల సమక్షంలో జెండా ఆవిష్కరించారు.అంతకుముందు కార్మికులు కొబ్బరికాయలు కొట్టి పండుగల జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఎన్ ఆర్ కే ఎస్ సంఘం స్థాపించి నేటికీ 21 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా మండలంలో కిరాణా వర్తక సంఘంలో కమల్ల ఐలయ్య అధ్యక్షతన జరిగినప్పుడు కేవలం 18 మంది తో కలిసి మొదటి సమావేశం ఆగస్టు 05 సంవత్సరం 2003 న నిర్వహించి తాపీ కార్మిక సంఘం పేరును స్థాపించడం జరిగిందన్నారు. కార్మికుల వలస కాదని అనేక కార్మిక రంగాల రూపమని భావించి 23 జనవరి 2007 న సంగారెడ్డి పట్టణం లో మెదక్ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా తాపీ కార్మికుడి వలస కాదని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం గా పేరు మార్చబడిందన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నాయకులు సభ్యులు కార్మికులు రామచంద్రం. నరసింహులు, ఎల్లేష్ ,కనకయ్య. ఆంజనేయులు. తిరుపతి, రవి, జహంగీర్, మల్లేశం, కనకయ్య, మహేష్, లక్ష్మణ్, కృష్ణ, నాగరాజు,కృష్ణ, కనకయ్య, చందు, వెంకట్, ఐలయ్య, వెంకటేష్, శేఖర్ కనకయ్య, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ప్రారంభం

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమము లో భాగంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజవర్గం మర్కుక్ మండల పరిధిలోని స్వచ్ఛదనం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమం భాగంగా స్పెషల్ ఆఫీసర్ ఏ పీ డి బాలకృష్ణ, తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్, పాల్గొని పంచాయతి సెక్రటరీ శాంతి, ఆధ్వర్యంలో స్థానిక నాయకుల స్వయం సహాయక సంఘాలు యువజన సభ్యులతో సమావేశమై ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ శాంతి, స్పెషల్ ఆఫీసర్ ఏ పీ డి బాలకృష్ణ, మాట్లాడుతూ స్వచ్ఛందనం పచ్చదనం కార్యక్రమాలు ఈరోజు



నుంచి 9వ తేదీ వరకు కొనసాగుతుంది దీనిలో భాగంగా ప్రతిరోజు దోమల పైన శానిటైజర్ మురికి కాలువలు శుభ్రపరచడం. దోమలు రాకుండా జాగ్రత్తలు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి తెలియజేస్తూ ముఖ్యంగా వీధి కుక్కల వల్ల ముప్పుపై ఐఇసి ప్రచారం నిర్వహించాలి అలాగే గృహ స్థాయిలో చెత్తను వేరు చేయాలి. పారిశుద్ధం తోటలో పెంపకం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి డెంగ్యూ మరియు మలేరియా లపై ప్రచారం నిర్వహించాలి మనం తాగే నీరు ప్రతిరోజూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ఆశ వర్కర్లు , అంగన్వాడీ టీచర్లు, సిఏలు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# చేబర్తి గ్రామంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం




**తెలంగాణ వీణ/ సిద్దిపేట జిల్లా:** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమము లో భాగంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజవర్గం మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమం భాగంగా స్పెషల్ మండల ఎమ్మార్వో ఆరిఫా , పాల్గొని పంచాయతి సెక్రటరీ సిద్దేశ్వర్ , ఆధ్వర్యంలో స్థానిక నాయకుల స్వయం సహాయక సంఘాలు యువజన సభ్యుల విద్యార్థిని విద్యార్థులతో సమావేశమై ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ సిద్దేశ్వర్ , స్పెషల్ ఆఫీసర్ ఆరిఫా , మాట్లాడుతూ స్వచ్ఛందనం పచ్చదనం కార్యక్రమాలు ఈరోజు నుంచి 9వ తేదీ వరకు కొనసాగుతుంది దీనిలో భాగంగా ప్రతిరోజు దోమల పైన శానిటైజర్ మురికి కాలువలు శుభ్రపరచడం. దోమలు రాకుండా జాగ్రత్తలు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి తెలియజేస్తూ ముఖ్యంగా వీధి కుక్కల వల్ల ముప్పుపై ఐఇసి ప్రచారం నిర్వహించాలి అలాగే గృహ స్థాయిలో చెత్తను వేరు చేయాలి. పారిశుద్ధం తోటలో పెంపకం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి డెంగ్యూ మరియు మలేరియా లపై ప్రచారం నిర్వహించాలి మనం తాగే నీరు ప్రతిరోజూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ర్యకం యాదగిరి , కొండ గణేష్, చెమ్మని రాజు, బబ్బురి అనిల్ కుమార్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు , అంగన్వాడీ టీచర్లు, సి ఏ లు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటం అందజేత

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మండల ఎమ్మార్వో ఆరిఫా, గ్రామపంచాయతీ సెక్రటరీ సిద్ధేశ్వర్ కుమర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యకం యాదగిరి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బబ్బురి అనిల్ కుమార్ గౌడ్, ఎర్రబాగు అరవింద్, కొండ గణేష్, చెమ్మని రాజు, బబ్బురి అనిల్ కుమార్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు , అంగన్వాడీ టీచర్లు, సి ఏ లు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాలుష్య నివారణకు పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి: కార్పొరేటర్ శ్రావణ్ కుమార్



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** కాలుష్య నివారణకు పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ తెలిపారు.మల్కాజిగిరి పరిధిలో పచ్చదనం స్వచ్ఛదనంలికార్యక్రమం లో భాగంగా సోమవారం కృపా కాంప్లెక్స్ లో రోడ్డు పక్కన



వున్న చెత్తను శుభ్రం చేయడం, మొక్కలు నాటడం, పంచడం జరిగింది..అంతే కాకుండా స్వచ్ఛ ఆటోలలో చెత్తను ఇవ్వని ఇళ్లను గుర్తించి వారిని చెత్త ఆటో లలో వెయ్యాలని కౌన్సెలింగ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చెత్తను రోడ్ల పై వేయొద్దని శ్రవణ్ ప్రజలకు పిలుపు నివ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు శ్రీనివాస్, అజయ్, సతీష్, ఆర్. పి లు శ్రావణి, సరితా, చంద్రకళ, జ్యోతి స్థానికులు శరత్, సునీతా, శంకర్, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన కార్పొరేటర్ శ్రావణ్



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** పచ్చదనం స్వచ్ఛదనంలికార్యక్రమం లో భాగంగా సోమవారం కృపా కాంప్లెక్స్ లో రోడ్డు పక్కన వున్న చెత్తను శుభ్రం చేయడం, మొక్కలు నాటడం, పంచడం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి కార్పొరేషణ్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆటోలలో చెత్తను ఇవ్వని ఇళ్లను గుర్తించి వారిని చెత్త ఆటో లలో వెయ్యాలని కౌన్సెలింగ్ చేయడం జరిగిందని తెలిపారు.



# మూడవ అంతస్తు నుండి కింద పడి హెడ్ కానిస్టేబుల్ మృతి

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** ప్రమాద వశాత్తు మూడవ అంతస్తు నుండి కింద పడి ఫస్ట్ బెటాలియన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ (50) మృతి చెందిన ఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది ,ఈ ఘటనపై ఏసిపి శ్రీనివాసరావు,సి ఐ ముత్తు వివరాలు తెలియజేస్తూ, కూకట్పల్లి దేవి నగర్‌లో నివాసం ఉండే ,రాచకొండ కమిషనరేట్‌లోని కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వర్తించే, సిఐ శేఖర్ పుట్టిన రోజు పురస్కరించుకుని. ఆయన ఇంట్లో పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీలో ,బర్త్ డే ప్రార్థనల కోసం ,సి ఐ శేఖర్ ఇంటికి తన మిత్రులు 30 మంది వరకు హాజరవడం జరిగింది. 30 మందిలో



10 మంది పోలీస్ శాఖ వారు, ప్రార్థనల అనంతరం డిన్నర్ చేయడానికి కిందకు వస్తుండగా , మూడవ అంతస్తు నుండి కాలు జారి కింద పడిపోయిన హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ (50) ,కింద చెట్టు పైన పడటంతో ,చెట్ల కొమ్మలతో తీవ్ర గాయాలై కింద పడిపోవడంతో హుటా హుటిన స్థానిక ప్రైమ్ హాస్పిటల్ కు తరలిం చడం జరిగిందని, తలకు బలమైన గాయం తగలడంతో ఘటన స్థలంలోనే మృతి చెందినట్టుగా తెలిపిన వైద్యులు, కుటుంబసభ్యుల పిర్యాదు మేరకు 194 బి ఎన్ ఎస్ ఎస్ కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నటుగా తెలిపిన కూకట్ పల్లి ఏ సి పి శ్రీనివాసరావు,

# భావి తరాలకు ఇచ్చే ఆస్తి పర్యావరణ పరిరక్షణ

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా, సోమవారం బాలానగర్ డివిజన్ పరిధి దిల్ కుష్ నగర్ లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడటం భావి తరాలకు మనం ఇచ్చే ఆస్తి అని. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని



పరిరక్షించుకోగలుగుతాం అని తెలిపారు. అనంతరం దిల్ కుష్ నగర్ లో జరుగుతున్న నాలా పనులు మరియు పెండింగ్ పనులపై అన్ని విభాగాల అధికారులతో కలిసి కాలనీ లో పర్యటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎమ్ సి జోన్ హెడ్ మోహన్ రెడ్డి,కూకట్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ హెచ్ .కృష్ణయ్యా ,యు బి ది వింగ్ మేనేజర్ రఘువీర్ రెడ్డి,సూపెర్వైజర్ నాగరాజు,ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ డి. గోవర్ధన్ గౌడ్,డి ఇ బాలకిషన్, ఏ ఈ మొహమ్మద్ రషీద్,శానిటేషన్ విభాగం ఏ ఎమ్ హెచ్ ఓ డాక్టర్ మమతా,సూపెర్వైజర్ మనోహర్ రెడ్డి,జవ్వాన్



నర్సింగ్ రావు,బోయింపల్లి సి ఐ లక్ష్మి నారాయణ రెడ్డి ,వాటర్ వర్క్స్ డి జి ఎమ్ షంషీర్ ,మేనేజర్ అనిల్ కుమార్ తోపాటు బి అర్ ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా,దిల్కుష్ నగర్ కాలనీ అధ్యక్షులు అబ్దుల్ ముజీబ్,ప్రధాన కార్యదర్శి ఖాదర్ హుస్సేన్ ,మొహమ్మద్ జమీల్,మొహమ్మద్ సలీం,జె పి అర్ కాలనీ అధ్యక్షులు పవిత్రన్ ,ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ జాబేర్ మరియు ఇరు కాలోల అసోసియేషన్ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యాన్ని వీడి ప్రభుత్వ పాఠశాలకు దారిని ఏర్పాటు చేయండి

- మరోసారి ప్రజావాణిలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన సిపిఐ, తల్లుల సంఘం

**తెలంగాణ వీణ/ఓయూ:** చిలకలగూడలోని దూద్ బాయ్ ప్రభుత్వ పాఠశాలకు దారి ఏర్పాటులో ప్రభుత్వ నిర్లక్ష్యం వీడి సత్వరమే సరైన మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ నేడు సిపిఐ, తల్లుల సంఘం ఆధ్వర్యంలో ప్రజావాణిలో రెండవసారి కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది.ఈ సందర్భంగా కాంపల్లి శ్రీనివాస్ సిపిఐ కార్యదర్శి మాట్లాడుతూ ..ప్రస్తుతం విద్యార్థులు ఉపయోగిస్తున్న రోడ్డు మార్గం చాలా ఇరుకుగా,మురికి నీరుతో ఉండడంతో విద్యార్థులు, అదేవిధంగా అంగన్వాడి కేంద్రానికి వచ్చే గర్భిణీలు, చిన్నపిల్లలు,తల్లులు, ఇబ్బందులకు గురవుతున్నారు అదేవిధంగా స్కూల్ కు మరియు,అంగన్వాడి కేంద్రానికి సంబంధించిన ఆహారం, ఇతర సామాగ్రిని తీసుకురావడానికి వాహనాలు వచ్చే వీలు లేదు. దీంతో సుమారు 200 మీటర్ల దూరం నుండి మోసుకు వస్తా ఉన్నారు, దీంతో నిత్యం అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. పాఠశాల తూర్పు వైపున కాలనీ ఉన్నది, పాఠశాల ప్రహరీ గోడను ఆనుకుని కాలనీ రోడ్డు ఉన్నది



ప్రధాన దారి ఉన్నది. ఇటువైపు కొత్త ప్రవేశ ద్వారము ఏర్పాటు చేస్తే అటువైపు ఉన్న బస్తీలకు చెందిన విద్యార్థులు, మరియు వాహనాలు రావడానికి అవకాశం ఉన్నది. గతంలో ఇటువైపునుండే మార్గము ఉన్నది కొద్దిమంది వారి వారి స్వార్థ ప్రయోజనాల కోసం స్కూల్ దారిని ఆక్రమించి షెడ్డు నిర్మాణం చేపట్టి దారిని మూసి వేయడం జరిగింది.ఇదే విషయాన్ని ప్రజావాణిలో మీ దృష్టికి తీసుకొస్తా చాలా బాగా స్పందించి తక్షణమే సంబంధిత అధికారులను సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూడాలని కోరారు. కానీ నెల రోజులు అవుతున్న విద్య




అధికారులు, రెవెన్యూ అధికారులు కనీసం ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. స్కూల్ను సందర్శించకుండానే మేము ఇచ్చిన వినతి పత్రాన్ని క్లోజ్ చేశారు. కావున ఇప్పటికైనా మీరు ఈ విషయపైనా ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణమే దూద్ బావి ప్రభుత్వ పాఠశాలకు తూర్పు వైపున సరైన రోడ్డు మార్గాన్ని రహదారిని ఏర్పాటు చేస్తారని కలెక్టర్ కి ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో.. సిపిఐ నాయకులు కొమురెల్లి బాబు గౌరీ నాగరాజ్, తల్లుల సంఘం నాయకులు వరలక్ష్మి, రామ లీల పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**తెలంగాణ వీణ/కూకట్ పల్లి:** సోమవారం కేపిహెచ్బి డివిజన్ లోని 3వ ఫేస్, సంఖ్య ఆసుపత్రి వద్ద స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని , ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు.అనంతరం కే పి హెచ్ బీ డివిజన్ 9వ ఫేస్ మయూఖ హొటల్ పక్కన, ట్రీ పార్కును కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు పరిశీలించారు. ఉప కమిషనర్ రమేష్, డా. సోలమన్, యుబిడి పద్మనాభం, డివిజన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది: బండి రమేష్

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** ప్రతి పేదవాడికి, ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు, రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగినన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, మరే ఇతర పార్టీ ఆధ్వర్యంలో జరగలేదన్నారు, బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ కు చెందిన 50 మంది కార్యకర్తలు, సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు, వీరందరికీ బండి రమేష్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నమ్మి పార్టీలో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని, మీరందరూ పార్టీ క్రమశిక్షణ కు లోబడి పని చేయాలని సూచించారు. నియోజవర్గ అభివృద్ధిలో సంక్షేమంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి ,లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు మధు, మల్లికార్జున యాదవ్, మేకల రమేష్, కుక్కల రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## చిన్న క్రాంతి కాలనీలో ఘనంగా బోనాల వేడుకలు





**తెలంగాణ వీణ/నాచారం:**మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ చెంగిచెర్ల చిన్నక్రాంతి కాలనీలో గొరిగే నర్సింహ కురుమ ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాలను ఘనంగా సమర్పించారు.కొండ పోచమ్మ,బంగారు మైసమ్మ, పోచమ్మ అమ్మవార్ల ఆలయాల్లో చిన్న క్రాంతి కాలనీ వాసులు డప్పు చప్పుళ్లతో.. చిందేస్తూ.. బోనం సమర్పించి, మొక్కులు తీర్చుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మావార్లను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా గొరిగే నర్సింహ కురుమ టీమ్ సభ్యులు మాట్లాడుతూ... అమ్మవార్ల ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయాలలో ఆలయ కమిటీ సభ్యులు మంచి ఏర్పాట్లు చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గొరిగె నర్సింహా కురుమ, నిలుగొండ వెంకటేష్ గౌడ్ కొలుకులపల్లి శ్రీనివాస్ బాపిరాజు,పోలు విక్రమ్ గౌడ్, వీరమల్ల శివ పటేల్ , సంజీవ్ ,రామరాజు , ప్రశాంత్ గౌడ్ ,ఉమేష్, మల్ల మల్లేష్ కురుమ,సంతోష్ కుమార్, రాంరెడ్డి, శ్రీనివాస్ చారి రవీందర్, నవీన్ రెడ్డి,ప్రవీణ్ కురుమ,ప్రవీణ్ యాదవ్,జగదీష్,మల్లేష్ కురుమ,శ్రీధర్ యాదవ్, సతీష్, యకస్వామి కురుమ,కాలనీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్యనగర్లో తల్లిపాల వారోత్సవాలు



**తెలంగాణ వీణ/లాలాపేట:** తార్నాక మున్సిఫల్ డివిజన్ ఆర్యనగర్ కమ్యునిటీ హాల్లో స్థానిక పలు అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ఐసిడిఎస్ అధికారులు, తార్నాకలోని జాతీయ పోషకాహార సంస్థ(ఎన్ఐఎన్) సైంటిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల పాముఖ్యతను తెలియజేసే పోస్టర్లను ప్రదర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు బలమైన ఆహారం అని వాటి ద్వారా పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందన్నారు. కావునా మొటి ఆరు నెలలు తప్పకుండా బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో సీడిపిఓ సునంద, సూపర్వైజర్ సంధ్య, ఎన్ఐఎన్ సైంటిస్టులు సెల్వియా, న్యూట్రేషన్ కన్సల్టెంట్ శ్రీదేవి, అంగన్వాడి టీచర్లు బాలమణి,లక్ష్మీబాయి, చంద్రమణి, జయలక్ష్మి, భాగ్య, ఆర్పి అనసూయ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



తెలంగాణ వీణ
నిజం నిర్భయ తెలుపుదాం..
జనరల్
మంగళవారం 06 ఆగస్టు 2024

# ఐసిడిఎస్ ఆలేర్ ప్రాజెక్ట్ యాదగిరిగుట్ట సెక్టార్ పాత గుండ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** పాత గుండ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వార్డ్ కౌన్సిలర్ టు సరోజ హరీష్ , గవర్నమెంట్ స్కూల్ టీచర్ సంధ్యారాణి గర్భవతులు బాలింతలు, కిషోర్ బాలికలు అంగన్వాడీ టీచర్ ఆశ వర్కర్ పిల్లలు పాల్గొన్నారు తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి గర్భవతులకు బాలింతలకు కిశోర బాలికలకు వివరించారు డబ్బా పాలు త్రాగించకుండా కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని వారికి సూచించారు. పాప పుట్టిన ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలి




డబ్బా పాలు పట్టకూడదు అని తల్లులకు వివరించారు. తల్లిపాలలో ఉన్న ప్రాముఖ్యత గురించి వివరించారు పుట్టిన గంటలోపే బిడ్డ పాలు త్రాగడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా పిసిఒడి క్యాన్సర్ రాకుండా కాపెడుకోవాలని. బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగును మరియు మాంసకృతులలో ఉండే రోగనిరోధక శక్తి ఈ ముర్రుపాలలో ఉంటుంది కావున కేవలం 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలి అని చిన్నారుల తల్లులకు అంగన్వాడి టీచర్లు వివరించారు..

# స్వచ్ఛదనం పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత: కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ/ఉప్పల్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తో కలిసి ప్రారంభించారు.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలో జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులతో కలిసి మొక్కలు నాటారు, నేటి నుంచి ఐదు రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బస్తీ వాసులు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటాలని నాటిన మొక్కలను కచ్చితంగా కాపాడుకునే బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు.పర్యావరణాన్ని మనం కాపాడితే పర్యావరణం మనల్ని కాపాడుతుందని ఈరోజు నాటిన ఒక చిన్న మొక్క రేపు పెద్ద



వృక్షమై 100 ఆక్సిజన్ సిలిండర్లకు సమానంగా ఆక్సిజన్ పంచుతుందని కొనియాడారు.ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ముద్దాం శ్రీనివాస్ యాదవ్ , బాలకృష్ణ గౌడ్ ,బంటి గౌడ్, పాపిరెడ్డి, ఐలేష్ కురుమ,జిహెచ్ఎంసి శానిటేషన్ డి ఈ చందన,



సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి, హార్టికల్చర్ డి.డి చంద్రశేఖర్, ఎ ఈ నరసింహారావు, ఎంటమాలజీ ఎఇ నరేష్ రెడ్డి, సూపర్వైజర్ అజయ్,కమ్యూనిటీ ఆఫీసర్ వాణి దేవి , ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మధుకర్ రెడ్డి ,మాణిక్ ప్రభు, వేణుగోపాల్, జిహెచ్ఎంసి ఆర్ పీ లు రాణి, రుక్మిణి,సరిత, రేణుకా, మల్లేశ్వరి, జమున, అరుణ పాల్గొన్నారు.





## దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్గా ఎ.నాగమణి...

**తెలంగాణవీణ/కీసర:** దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్గా ఎ.నాగమణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్ గౌడ్ తో పాటు పలువురు కౌన్సిలర్లు కమిషనర్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మేనేజర్ వెంకటేశం కౌన్సిలర్లు, కొత్త హేమలత, మాంగల్ పురి వెంకటేష్, వరగంటి వెంకటేష్,రామారం శ్రీహరి గౌడ్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత: చైర్ పర్సన్ వసుపతి ప్రణీత




**తెలంగాణవీణ/కీసర:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన “ స్వచ్ఛదనం - పచ్చదనం” కార్యక్రమంలో ప్రజలు బాగస్వాములై పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని దమ్మాయిగూడ ఛైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ కోరారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, మహిళా సంఘాల ఆర్పీలు , మహిళా సంఘాల నాయకులతో కలిసి దమ్మాయిగూడ లో ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ , మలేరియా,డెంగ్యూ ప్రబలకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహాలు, పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని,మురికి కాలువలో నీరు నిలవకుండా చెత్తను తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. ఇంటింటికీ తిరుగుతూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి అవగాహన కల్పించారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి: చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**తెలంగాణవీణ/కీసర:** పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలని నాగారం మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి కోరారు. సోమవారం “స్వచ్ఛదనం - పచ్చదనం” కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలని, పచ్చదనాన్ని పెంపోందించేందుక విరివిగా మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. విద్యార్థులచే మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు శిల్పానగర్ గ్రామీణ బ్యాంక్ నుండి ఎస్టి గర్ల్స్ హాస్టల్ వరకు “స్వచ్ఛదనం - పచ్చదనం” కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. 5, 6 వ వార్డుల్లో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ పాల్గొని పార్కులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్ర కుమార్, మేడ్చల్ జిల్లా భూగర్భ జల శాఖ అధికారి రేవతి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎ ఎన్ ఎం, ఆశ వర్కర్లు, మెప్మా సిబ్బంది, సెరినిటి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## భక్తిరత్న రామకోటి రామరాజును ఆహ్వానించిన లక్ష్మీ ప్రసన్న చారిటేబుల్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** స్థిపెట్ జిల్లా గజ్వేల్ ఈనెల 7వ తేదీన హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభలో జరిగే సేవారత్న పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు కి గజ్వేల్ కు వచ్చి ప్రత్యేక ఆహ్వాన పత్రాన్ని సోమవారం నాడు అందజేశారు లక్ష్మీ ప్రసన్న చారిటేబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక, చైర్మన్, ప్రముఖ గాయని లక్ష్మీ ప్రసన్న.రామకోటి సంస్థకు ప్రత్యేక ఆహ్వాన పత్రాన్ని అందజేసి ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందని రామకోటి రామరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో సామ శ్రీధర్ గుప్త సినీ నిర్మాత, గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పంజాల వెంకటేష్ గౌడ్, వంగపల్లి అంజయ్య స్వామి పాల్గొన్నారు.




## అనంతరావుపల్లి గ్రామంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం కార్యక్రమము లో భాగంగా ఈరోజు గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలొ పాఠశాల విద్యార్థుల తో కలిసి గ్రామం లొ ర్యాలీ నిర్వహించి చెట్లు నాటడం మరియు స్వచ్ఛదానం విషయం లొ ప్రజలకు అవగాహనా కల్పించడం జరిగింది ఈ కార్యక్రమం లొ గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్రీ భార్గవ్ గ్రామ పంచాయతీ సెక్రటరీ జ్యోతి ,స్కూల్ టీచర్ శ్రీనివాస్ , యుత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థి కొప్పు రవి,గ్రామ కాంగ్రెస్ నాయకులు బైరామ్ రమేష్ , దామణమైన మల్లేశం ,( ఏ డబ్ల్యు టి సుజాత టీచర్),గ్రామ( వి వో ఏ దొడ్ల హేమలత ),ఆశ వర్కర్ తుమ్మ లావణ్య పాఠశాల విద్యార్థులు మరియు గ్రామ సిబ్బంది దాసరి యాదగిరి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ఘనంగా ముగిసిన బోనాల ఉత్సవాలు...



**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** కంటోన్మెంట్ లోని బాలంరాయి, అంబేద్కర్ నగర్, అంబేద్కర్ సొసైటీ బస్తీల్లో బోనాల ఉత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. దేవాదాయ శాఖ గుర్తింపు పొందిన దండు మారెమ్మ దేవాలయం సోమ వారం రంగం, భవిష్యవాణి కార్యక్రమాలను నిర్వహించారు. సికింద్రాబాద్ మహంకాళి దేవాలయం లో భవిష్యవాణి వినిపించే స్వర్ణలత ఇక్కడ ఆలయంలోను భవిష్యవాణి వినిపించారు. జాతర నిర్వహించిన తీరు తనకు నిర్వహించిన పూజ ల పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. శ్రావణమాసంలో ప్రతీ శుక్రవారం ఆలయంలో దీపాలు వెలిగించాలన్నారు. నిరుద్యోగులకు దశల వారీగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ప్రజలు సుఖ శాంతుల తో ఉంటారని స్వర్ణలత తన భవిష్య వాణిలో తెలిపారు .బి ఆర్ ఎస్ నేత సాయికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు ఆకట్టుకుంది .పలు వీధుల్లో ఫలహారం బండ్ల ఊరేగింపు లో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు.

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL



## 'గోల్డ్' ఆశలు నీరజ్ చోప్రా పైనే!

పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్ ఇప్పటి వరకు మూడు పతకాలు మాత్రమే సాధించింది. షూటింగ్‌లోనే ఆ మూడు పతకాలు దక్కాయి. అయితే ఇప్పటి వరకు ఒక్క గోల్డ్ మెడల్ కూడా భారత్ ఖాతాలో చేరలేదు. దాంతో ఇప్పుడు అందరి ఆశలు టోక్యో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత, జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రాపైనే ఉన్నాయి. నీరజ్ ఈసారి కూడా గోల్డ్ మెడల్ తెస్తాడని భారత అభిమానులు ధీమాగా ఉన్నారు. ప్రస్తుతం దేశం మొత్తం నీరజ్ చోప్రా నామస్మరణతో ఊగిపోతోంది. పురుషుల జావెలిన్ త్రో క్వాలిఫికేషన్ ఈవెంట్ మంగళవారం ప్రారంభం కానుంది. జావెలిన్ త్రోలో అథ్లెట్లను రెండు గ్రూపులుగా విభజించారు. భారత్ నుంచి నీరజ్ చోప్రాతో పాటు 2022 ఆసియా క్రీడల రజత పతక విజేత కిషోర్ జెనా కూడా పోటీపడనున్నాడు. ఇద్దరు రెండు వేర్వేరు గ్రూపులలో ఉన్నారు. మధ్యాహ్నం 1.50, మధ్యాహ్నం 3.20కి జరిగే క్వాలిఫికేషన్ రౌండ్‌లలో మనోళ్లు బరిలోకి దిగనున్నారు. ఆగష్టు 6న జరిగే క్వాలిఫికేషన్ రౌండ్‌లో అర్హత సాధిస్తే.. ఆగష్టు 8న జరిగే ఫైనల్‌లో ఆడతారు. క్వాలిఫికేషన్ రౌండ్‌లలో స్టార్ అట్రాక్షన్‌గా నీరజ్ ఉన్నాడు. పారిస్ ఒలింపిక్స్ 2024లో నీరజ్ చోప్రా బంగారు పతకం సాధిస్తే.. చరిత్ర సృష్టిస్తాడు. భారత ఒలింపిక్ చరిత్రలో రెండు స్వర్ణ పతకాలు సాధించిన తొలి వ్యక్తిగత అథ్లెట్‌గా రికార్డుల్లో నిలుస్తాడు. ఒలింపిక్స్‌లో భారత్‌కు చెందిన ఏ అథ్లెట్ కూడా ఇప్పటి వరకు రెండుసార్లు బంగారు పతకం సాధించలేదు. జర్మనీకి చెందిన 19 ఏళ్ల మాక్స్ డెహ్నింగ్ నుంచి నీరజ్‌కు గట్టి పోటీ ఎదురుకానుంది. జర్మన్ వింటర్ త్రోయింగ్ ఛాంపియన్‌షిప్‌లో అతడు జావెలిన్‌ను ఏకంగా 90.20 మీటర్లు విసిరాడు.

## శ్రీజేష్ పసిడి పట్టేనా?



పారిస్ ఒలింపిక్స్‌లో భారత దేశ ప్రజల ఆశలు హాకీ జట్టుపై ఉన్నాయి. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన టీమిండియా... ఇప్పుడు ఏకంగా పసిడి పతక సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే హాకీలో మేటి జట్లుగా గుర్తింపున్న ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, గ్రేట్ బ్రిటెయిన్ జట్లపై విజయం సాధించి ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళుతోంది. అయితే ఈ విజయాల్లో గోల్స్ వేసిన ఆటగాళ్ల పాత్ర ఒకటైతే భారత హాకీ జట్టు గోల్ కీపర్ పీఆర్ శ్రీజేష్ పాత్ర మరొక ఎత్తు. పీఆర్ శ్రీజేష్... భారత హాకీ జట్టుకు ఒక గోడలా నిలబడ్డాడు. ప్రత్యర్థులు బంతితో వేగంగా వచ్చి గోల్‌పోస్టులోకి పంపాలన్న వారి ప్రయత్నాలకు అడ్డుగోడలా నిలిచాడు. అందుకే భారత్ విజయాలతో దూసుకెళుతోంది. ప్రత్యర్థులకు చిన్న గ్యాప్ ఇవ్వకుండా బంతిని నిలువరించేందుకు సర్వం ధారపోస్తున్నాడు ఈ గోల్ కీపర్. దీంతో టీమ్‌లోని ఇతర సభ్యులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. దేశం యావత్తు శ్రీజేష్ కనబరుస్తున్న ప్రతిభకు దాసోహమైంది. భారత్ గ్రేట్ బ్రిటెయిన్ మధ్య జరిగిన క్వార్టర్స్ మ్యాచ్‌లో శ్రీజేష్ ప్రతిభ వావ్ అనాల్సిందే. మ్యాచ్ ఆద్యాంతం నువ్వా నేనా అన్నట్లుగా కొనసాగింది. క్వార్టర్ ఫైనల్స్ కాబట్టి ఆటగాళ్లపై ఒక్కింత ఒత్తిడి ఉంది. కానీ అది శ్రీజేష్ పై మాత్రం రెట్టింపు అయ్యింది. అయినప్పటికీ మనోడ జడవలేదు. ఒత్తిడిని అధిగమించి బంతిని ఆపడంలో తనకు తానే సాటి అని నిరూపించాడు. అదొక అద్భుతమా లేదా శ్రీజేష్ ఎనర్జీనా అది ఏదైనా కావొచ్చు.. శ్రీజేష్ మరోసారి భారత్ గెలుపులో కీలకంగా వ్యవహరించాడు. ఇది శ్రీజేష్‌కు చివరి ఒలింపిక్స్ కావడంతో మళ్లీ ఇలాంటి ప్రదర్శన చూసే ఛాన్స్ రాకపోవచ్చు. నాల్గవ సారి ఒలింపిక్స్‌లో శ్రీజేష్ పాల్గొంటున్నారు. ఇన్నేళ్లు అతని ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూ వస్తున్నాడంటే అది మామూలు విషయం కాదు. శ్రీజేష్ ఒలింపిక్స్‌లో ఘనమైన విజయాలు, ఘోరమైన ఓటములు చూశాడు. 2012 లండన్ ఒలింపిక్స్ డిజాస్టర్, 2016 రియో ఒలింపిక్స్ అంతంత మాత్రమే. 2014 దక్షిణ కొరియాలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించాడు. ఇప్పుడు 2024లో భారత్‌కు శ్రీజేష్ ఇంకా సేవలందిస్తూనే ఉన్నాడు. పారిస్‌కు బయలు దేరే ముందు శ్రీజేష్ మాట్లాడుతూ... ప్రస్తుతం భారత హాకీ జట్టు పారిస్ ఒలింపిక్స్‌లో బాగా రాణిస్తుందని మాట ఇచ్చాడు. మాట ఇచ్చిన ప్రకారమే భారత్ దూసుకెళుతోంది. ఇక శ్రీజేష్ మనస్తత్వం చాలా మంచిది. భారత హాకీ జట్టు ఓటమిపాలైనప్పుడు చాలా మంది చాలా విమర్శలు చేశారు. కానీ శ్రీజేష్ వాటన్నిటినీ చిరునవ్వుతో స్వీకరించి తిరిగి మీడియా ముందుకు వచ్చి మాట్లాడేవాడు. విలేకరుల నుంచి ఓటమిపై కఠినమైన ప్రశ్నలే ఎదుర్కొన్నాడు. కానీ సమాధానం మాత్రం చాలా స్మూత్‌గా ఇచ్చేవాడు. టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ కాంస్య పతకం సాధించినప్పుడు శ్రీజేష్ సంతోషపడ్డాడు. కానీ పారిస్ ఒలింపిక్స్‌లో మాత్రం కచ్చితంగా బంగారు పతకం సాధించాలనే కసితో ఉన్నాడు. ఇక భారతదేశంలో హాకీ క్రీడలో ఇక్కడి ఇతర గోల్ కీపర్లకు శ్రీజేష్ ఒక సవాలుగా మారాడు. ఒక సీనియర్ ఆటగాడిగా చాలామందికి సూచనలు సలహాలు ఇస్తుంటాడు. మొత్తానికి శ్రీజేష్ భారత జట్టుకు ఒక పెద్దన్నలా సలహాలు ఇస్తూ ఇతర ఆటగాళ్లకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. మరో అనుభవజ్ఞుడైన ఆటగాడు మన్‌ప్రీత్ సింగ్‌తో కలిసి భారత్‌కు పసిడి పతకం సాధించాలనే కసితో ఉన్నారు. ఒత్తిడిని తట్టుకునే టర్ఫ్‌లోకి ఎంటర్ అయ్యాక తామంతా బెస్ట్ ఇస్తామని చెప్పుకొచ్చాడు ఈ గోల్డెన్ వాల్ ఆఫ్ ఇండియా.

## డీఆర్ఎస్ విషయంలో వాగ్వాదం



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, శ్రీలంక తాత్కలిక హెడ్ కోచ్ జయసూర్య మధ్య చిన్నపాటి వాగ్వాదం చోటు చేసుకుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన రెండో వన్డేలో శ్రీలంక 32 పరుగుల తేడాతో టీమిండియాను ఓడించింది ఈ గెలుపుతో ఈ సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 240 పరుగులు చేసింది. అవిష్కా ఫెర్నాండో(62 బంతుల్లో 5 ఫోర్లతో 40), కామిందు మెండీస్(44 బంతుల్లో 4 ఫోర్లతో 40) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్(3/30) మూడు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్(2/33) రెండు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ చెరో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 42.2 ఓవర్లలో 208 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ రోహిత్ శర్మ(44 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సలతో 64) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. శుభ్‌మన్ గిల్(44 బంతుల్లో 3 ఫోర్లతో 35), అక్షర్ పటేల్(44 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 44)పర్వాలేదనిపించారు. శ్రీలంక బౌలర్లలో జెఫ్రీ వాండర్సే (6/33) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించగా.. చరిత్ అసలంక(3/19) మూడు వికెట్లు పడగొట్టాడు. మ్యాచ్ అనంతరం ఇరు జట్ల ఆటగాళ్లు షేక్ హ్యాండ్ ఇచ్చుకునే క్రమంలో కోహ్లీతో జయసూర్య కాసేపు మాట్లాడాడు. ఈ ఇద్దరూ ఏ విషయంపై మాట్లాడుకున్నారనే విషయం క్లారిటీ లేనప్పటికీ.. డీఆర్ఎస్ గురించి మాట్లాడుకున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ డీఆర్ఎస్‌తో ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. అకిలా ధనుంజయ వేసిన 15వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్‌లో కోహ్లీ వికెట్ల ముందు దొరికిపోగా.. అంపైర్ ఔటిచ్చాడు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేసిన కోహ్లీ సానుకూల ఫలితాన్ని అందుకున్నాడు. ప్యాడ్‌ను తాకే క్రమంలో బంతి బ్యాట్‌ను తాకినట్లు రీప్లేలో కనిపించింది. దాంతో టీవీ అంపైర్ నాటౌటిచ్చాడు. అయితే ఈ నిర్ణయంపై శ్రీలంక డ్రెస్సింగ్ రూమ్, ఆటగాళ్లు షాక్‌కు గురయ్యారు. బంతి కోహ్లీ బ్యాట్‌కు తాకలేదన్నట్లు సైగలు చేశారు. సనత్ జయసూర్య సైతం అంపైర్ల నిర్ణయాన్ని తప్పుబడుతూ ఆగ్రహం వ్యక్తం చేయడం కనిపించింది. మ్యాచ్ అనంతరం షేక్ హ్యాండ్ ఇచ్చే క్రమంలో కోహ్లీని ఆపిన జయసూర్య.. ఈ డీఆర్ఎస్ గురించి అడిగినట్లు వీడియోను చూస్తే అర్థమవుతోంది. జయసూర్య సందేహాలకు కోహ్లీ సమాధానం చెప్పుకోగా.. ఒకరి భుజాలను ఒకరు తట్టి ముందుకు సాగారు.

## గంభీర్ అనాలోచిత నిర్ణయాలే టీమిండియా కొంపముంచాయి!

శ్రీలంక పర్యటనలో టీమిండియాకు వరుసగా ఊహించని ఫలితాలు ఎదురయ్యాయి. అసాధారణ ప్రదర్శనతో టీ20 సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా.. వన్డే సిరీస్‌లో మాత్రం తడబడుతోంది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించలేకపోయింది. ఈ రెండు మ్యాచ్‌ల్లో మిడిలార్డర్ వైఫల్యమే టీమిండియా కొంపముంచింది. సునాయసంగా గెలవాల్సిన తొలి వన్డేను చేజేతులా టై చేసుకున్న భారత్.. రెండో వన్డేలో 32 పరుగుల తేడాతో చిత్తయ్యింది. రోహిత్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో తొలి వికెట్‌కు 97 పరుగులు చేసిన భారత్.. మరో 50 పరుగుల వ్యవధిలోనే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. రోహిత్ శర్మ ఔటైన అనంతరం భారత ఇన్నింగ్స్ పేకమేడలా కుప్ప కూలింది. విరాట్ కోహ్లీ(14), శివమ్ దూబే(0), శ్రేయస్ అయ్యర్(7), కేఎల్ రాహుల్(0) దారుణంగా విఫలమయ్యారు. స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్(44) ఒంటరి పోరాటం చేసినా అతనికి మరో ఎండ్‌లో సహకారం లభించలేదు. అయితే లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం గౌతమ్ గంభీర్ చేసిన ప్రయోగాలే టీమిండియా కొంపముంచాయి. నాలుగో స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను పంపించకుండా లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం గంభీర్.. శివమ్ దూబేను అప్‌ది ఆర్డర్ పంపించాడు. స్పిన్‌ను సమర్థవంతంగా ఆడగలడని బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రమోషన్ ఇస్తే.. సరైన ఫుట్‌వర్క్ లేక వికెట్ల ముందు దొరికిపోయాడు. డకౌట్‌గా పెవిలియన్ చేరి భారత బ్యాటర్లపై అనవసరం ఒత్తిడిని పెంచాడు. ఐదో స్థానంలో కేఎల్ రాహుల్‌ను పంపించకుండా గంభీర్.. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం అక్షర్ పటేల్‌ను బరిలోకి దించగా.. మరో ఎండ్‌లో కోహ్లీ ఔటయ్యాడు. ఆరు, ఏడో స్థానాల్లో బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్, రాహుల్ కూడా తీవ్రంగా నిరాశపరిచారు. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం కాకుండా భారత బ్యాటర్లను వారి వారి స్థానాల్లో ఆడించి ఉంటే ఒత్తిడికి తగ్గట్లు బ్యాటింగ్ చేసేవారని, ఓ కీలక భాగస్వామ్యాన్ని అందించేవారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గంభీర్ చేసిన ప్రయోగాలే టీమిండియా ఓటమికి కారణమైందని నెటిజన్లు నెట్టింట విమర్శలు గుప్పిస్తున్నారు. మరో గ్రేగ్ చాపెల్‌లా టీమిండియాను గంభీర్ నాశనం చేస్తాడని హెచ్చరిస్తున్నారు.



## భారత జట్టుకు ఒలింపిక్ కమిటీ షాక్..

### - అమిత్ రోహిదాస్‌పై కమిటీ వేటు

పారిస్ ఒలింపిక్స్ 2024లో సెమీస్‌కు చేరిన ఆనందంలో ఉన్న భారత హాకీ జట్టుకు ఒలింపిక్ కమిటీ భారీ షాక్ ఇచ్చింది. కీలక ప్లేయర్ అమిత్ రోహిదాస్‌పై కమిటీ ఓ మ్యాచ్ వేటు వేసింది. దాంతో మంగళవారం జర్మనీతో జరిగే సెమీ ఫైనల్ మ్యాచ్‌కు అతడు దూరం అయ్యాడు. ఆదివారం జరిగిన క్వార్టర్స్‌లో ఉద్దేశపూర్వకంగానే బ్రిటన్ ఆటగాడికి స్టిక్ తగిలించాడని డిఫెండర్ రోహిదాస్‌పై ఓ మ్యాచ్ నిషేధం విధించింది. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో గోల్ కోసం బ్రిటన్ ప్లేయర్ విల్ కాల్నాన్‌తో అమిత్ రోహిదాస్ పోటీ పడ్డాడు. ఈ క్రమంలో రోహిదాస్ హాకీ స్టిక్.. కల్నాన్ ముఖానికి తాకింది. ఆన్-ఫీల్డ్ రిఫరీ దీనిని తీవ్రమైన నేరంగా పరిగణించడంతో రోహిదాస్ ఎర్ర కార్డు అందుకుని బయటకు వెళ్లాల్సి వచ్చింది. భారత్ 10 మందితోనే బ్రిటన్‌ను ఎదుర్కొని అద్భుత విజయం సాధించింది. తాజాగా రోహిదాస్‌పై వేటు పడటంతో భారత హాకీ సంఘం తీవ్రంగా స్పందించింది. ఇలాంటి ఘటనలతో ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉందని పేర్కొంది. క్రీడ సమగ్రతను నిలబెట్టడానికి, భవిష్యత్‌లో జరగబోయే మ్యాచ్‌లనైనా సరిగ్గా జరిగేలా సమీక్షించాలని కోరింది. ఫుట్‌బాల్, హాకీలో నిబంధనలు వేరుగా ఉంటాయి. ఫుట్‌బాల్‌లో రెడ్ కార్డు అందుకున్న ఆటగాడు తర్వాతి మ్యాచ్ ఆడకుండా నిషేధం పడుతుంది. హాకీలో ముందుగా సాంకేతిక బృందానికి అంపైర్ సంఘటన గురించి నివేదిక అందిస్తాడు. వీడియోను పరిశీలించి.. ఆటగాడు ఉద్దేశపూర్వకంగా తప్పు చేశాడో లేదో అని సాంకేతిక బృందం పరిశీలిస్తుంది. ఆటగాడు ఉద్దేశపూర్వకంగానే ఫౌల్ చేశాడని భావిస్తే.. అతనిపై ఓ మ్యాచ్ నిషేధం పడుతుంది. ఇక సెమీస్‌లో భారత్, జర్మనీ మధ్య మంగళవారం రాత్రి 10.30 గంటలకు మ్యాచ్ ఆరంభం కానుంది.







# శరవేగంగా 'పుష్ప-2' షూటింగ్

### - అద్భుతంగా పతాక సన్నివేశాల చిత్రీకరణ



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'పుష్ప-2'. ది రూల్ బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్మాత్మకమైన పాన్ ఇండియా చిత్రంగా తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ , సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్ అందరిలోనూ అంచనాలు రెట్టింపు చేశాయి. ఈక్రమంలోనే టీజర్‌తో పాటు విడుదలైన రెండు పాటలకు అనూహ్య స్పందన వచ్చింది. రోజురోజు కు అంచనాలు పెంచుకుంటున్న ఈ చిత్రం గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. అయితే.. గత కొంతకాలంగా పుష్ప2 సినిమా విషయంలో జరుగుతున్న, వస్తున్న వార్తలకు ఎట్టకేలకు ఎండ్ కార్డ్ పడింది. సినిమా షూటింగ్ ఆగిపోయిందని, ఫహాద్‌తో ఏదో ఇష్యూ ఉందని, అల్లు అర్జున్ గడ్డం తీసివేసి ట్రిప్‌కు వెళ్లాడంటూ ఒకటికి రెండు వార్తలు సోషల్‌మీడియాలో తెగ ప్రచారం జరిగాయి. ఇప్పుడు వీటన్నింటికీ చెక్ పెడుతూ మూవీ టీం సాలీడ్ అప్డేట్ ఇచ్చింది. ఈ మేరకు ప్రస్తుతం సినిమాకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ రామోజీలో భారీ వ్యయంతో వేసిన సెట్‌లో చాలా లావిష్‌గా జరుగుతుందని, సినిమా పతాక సన్నివేశాలు అత్యంత అద్భుతంగా చిత్రీకరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు. హీరోతో పాటు సినిమాలోని కీలక నటులు పాల్గొంటున్నా రని, సినిమాకు ఎంతో హైలైట్‌గా ఉండబోతున్నాయని, రేపు థియేటర్‌లో ఈ పతాక సన్నివేశాలు గూస్ బంప్స్ వచ్చేలా ఉంటాయని అంటున్నారు. డిసెంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఇకపోతే 'పుష్ప 2'. ఈ సినిమా గురించి నిర్మాత బన్నీ వాసు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పుష్ప మొదటి భాగం సూపర్ హిట్ అయిన తర్వాత సీక్వెల్లో చాలా మార్పులు చేసినట్లు చెప్పారు. 'సుకుమార్‌కు 'పుష్ప' ప్రత్యేకమైన చిత్రం. సీక్వెల్ తీయాలని నిర్ణయించుకున్నప్పుడు కథలో చాలా మార్పులు చేశారు. అందుకే షూటింగ్ ఆలస్యం అవుతోంది. ఈ ప్రభావం అల్లు అర్జున్ రానున్న చిత్రాలపై పడింది. ఆయన తర్వాత ప్రాజెక్ట్‌ల గురించి ఆగస్టులో ప్రకటించే అవకాశం ఉంది. ఎడిటింగ్ వర్క్ జరుగుతోంది. సోషల్ మీడియాలో వచ్చే వార్త లనునమ్మొద్దు' అని బన్నీ వాసు తెలిపారు.ఈ చిత్రం అనుకున్న సమయానికే వస్తుందని స్పష్టం చేశారు.

# ప్రభాస్ సరసన మరోమారు త్రిష





వెండితెరపై కొన్ని జోడీలు ఎప్పుడూ ప్రత్యేకమే. అలాంటి వాటిలో ప్రభాస్- త్రిష జంట ఒకటి. ఇప్పటికే వీళ్లిద్దరూ కలిసి మూడు సినిమాల్లో కనిపించారు. ఇప్పుడు మరోసారి వీరు స్క్రీన్‌పై మెరవనున్నారనే వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రభాస్- త్రిష కలిసి నటించిన 'వర్షం', 'బుజ్జిగాడు', 'పౌర్ణమి' సినిమాలు వినోదాన్ని పంచాయి. ఇప్పుడు మరోసారి ఈ జోడీ 'స్పిరిట్'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' రానున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిషను ఎంపికచేయాలనే ఆలోచనలో ఉందట చిత్రబృందం. ఇప్పటికే ఆమెతో సంప్రదింపులు జరిపినట్లు టాక్ వినిపిస్తోంది. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కూడా పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. భారీ బడ్జెట్‌తో దీన్ని తెరకెక్కించనున్నారు. స్క్రిప్ట్‌కు సంబంధించిన ప్రాథమిక పనులు దాదాపు పూర్తయినట్లు దర్శకుడు సందీప్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ ఏడాది చివర్లో చిత్రీకరణ మొదలు పెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రంలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ప్రభాస్ 'రాజాసాబ్'తో బిజీగా ఉన్నారు. మారుతి దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం వచ్చే ఏడాది వేసవి కానుకగా ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక త్రిష తాజాగా 'బృంద' సిరీస్‌తో పలకరించిన సంగతి తెలిసిందే. చిరంజీవి సరసన 'విశ్వంభర'లోనూ కనిపించనున్నారు.


# ఎన్టీఆర్‌తో కలసి నటించాలనుంది: కీర్తి



ఫిలింఫేర్ అవార్డు అందుకున్న జోష్‌లో ఉన్న హీరోయిన్ కీర్తి సురేశ్.. ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. ఎన్టీఆర్‌తో కలిసి వర్క్ చేయాలనుందన్నారు. మొదటిసారి ఎన్టీఆర్‌ను 'మహానటి' ఆడియో లాంచ్ ఈవెంట్‌లో చూశాను. ఆయనతో కలిసి వర్క్ చేయాలనుంది. తెరపై మా జంట బాగుంటుంది. 'మహానటి' హిట్ తర్వాత ఆయన మా టీమ్ అందరికీ పార్టీ ఇచ్చారు. చాలా మంచి వ్యక్తి. ఎనర్జిటిక్‌గా ఉంటారు అని తన మనసులో మాటను కీర్తి బయటపెట్టారు. ఇక ఫిలింఫేర్ ఈవెంట్‌లో మీడియాతో కీర్తి మాట్లాడుతూ.. అవకాశం వస్తే ఒక్కరోజు అల్లు అర్జున్‌లా లైఫ్ లీడ్ చేయాలనుకుంటానని చెప్పారు. ఆయనకు ప్రజల్లో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందన్నారు. ఆయనలా డ్యాన్స్ చేయాలనుకుం టున్నానని చెప్పారు. ప్రస్తుతం కీర్తి సురేశ్ నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆమె ప్రధాన పాత్రలో సుమన్ కుమార్ తెరకెక్కిస్తున్న వినోదాత్మక చిత్రం 'రఘుతాత'. ఈ చిత్రం ట్రైలర్ ఇటీవల విడుదలై మంచి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. హిందీ రాని ఓ తమిళ అమ్మాయి ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొందనే నేపథ్యంలో ఈ చిత్రం రానుంది.




# ముగ్గురు భామలతో కార్తీ



హీరో కార్తీ ముగ్గురు భామలతో రొమాన్స్ చేయనున్నారు. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో 2022లో వచ్చిన 'సర్దార్' చిత్రం రెండో భాగం తెరకెక్కుతుంది. తొలి భాగంలో హీరోయిన్లుగా రాశీఖన్నా , రజీషా విజయన్ , లైలా నటించారు. ఈ సినిమా ప్రేక్షకాదారణ పొందడంతో పాటు నిర్మాతలకు, పంపిణీదారులకు లాభాల పంట పడించింది. ఇందులో హీరో కార్తీ రా అధికారిగా, పోలీస్ ఆఫీసర్ పాత్రల్లో తండ్రీకొడుకులుగా నటించారు. ఇపుడు ఈ చిత్రానికి సీక్వెల్ రూపొందిస్తున్నారు. ఇటీవలే సెట్స్‌పైకి తీసుకెళ్ళారు. దర్శక నటుడు ఎస్‌జే సూర్య వంటి పలువురు అగ్ర నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అయితే, హీరోయిన్లుగా తొలి భాగంలో నటించిన వారిని కాకుండా కొత్త వారిని తీసుకో వాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. ఇందుకోసం మాళవికా మోహనన్ , ప్రియాంకా మోహన్‌తో పాటు టాలీవుడ్ హీరోయిన్ ఆషికా రంగనాథన్ ను ఎంపిక చేసినట్టు సమాచారం. అయితే, ఇప్పటికే మాళవిక మోమనన్, అషికల గురించి అధికారికంగా ప్రకటించగా ప్రియాంక మోహన్ గురించి ఎంపికకు సంబంధించి నిర్మాణ సంస్థ అధికారిక ప్రకటన చేయాల్సివుంది.

# ఆయ్ సినిమాతో వస్తున్న నార్నే నితిన్




మ్యాడ్ సినిమాతో గతేడాది హిట్ కొట్టిన అగ్ర నటుడు ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ ఈసారి మరో ఫన్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. నార్నే నితిన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం ఆయ్. ఈ సినిమాను ఇండిపెండెన్స్ డే కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్ చూస్తుంటే గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది.అయితే ఆయ్ మూవీ ట్రైలర్, పాటలు చూసిన ప్రేక్షకులు ఈ మూవీ యూత్‌ని బాగాఆకట్టుకోబోతుందని చెబుతున్నారు. మరోవైపు ఆయ్ సినిమా గీతా ఆర్ట్స్2 పిక్చర్స్ బ్యానర్ పై తెరకెక్కుతుండటం మూవీ విడుదల తర్వాత రాఖీ పండుగతో పాటు లాంగ్ వీకెండ్ వస్తుండటంతో మూవీకి ప్లస్ అయ్యే అవకాశం ఉన్నట్లు చిత్రయూనిట్ అలోచిస్తున్నట్లు సమాచారం. అయితే అదేరోజు టాలీవుడ్‌లో రెండు పెద్ద సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. రామ్ పోతినేని డబుల్ ఇస్మార్ట్‌తో పాటు రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమాలు ఆగష్టు 15న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. ఇప్పటికే ఈ రెండు సినిమాలు థియేటర్‌లు లేక కొట్టుకుంటుంటే ఈ మధ్యలోకి ఎన్టీఆర్ బావమరిది చిత్రం ఆయ్ వచ్చి చేరింది. అంజి కంచిపల్లి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రామ్ మిరియాల ఈ సినిమాకు మ్యూజిక్ అందిస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఆయ్ సినిమాకు ప్రమోషన్స్ భారీ స్థాయిలో చేస్తే మాత్రం ఈ సినిమాకు ప్లస్ అవుతుందని చెప్పవచ్చు. ఒకింత ఎక్కువ మొత్తం బ్జడెట్ తో ఈ సినిమా తెరకెక్కుతోందని తెలుస్తోంది. ఆయ్ సినిమా ఇతర భాషల్లో సైతం విడుదలవుతుందేమో తెలియాల్సి ఉంది.




Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written